క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల: ఈనెల 26న రైల్వేకోడూరు, 27న ఆళ్ళగడ్డలో జరిగిన తైక్వాండో పోటీలలో విజేతలుగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పోరుమామిళ్ల క్రీడాకారులను శనివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా అభినందించారు. అండర్-19 విభాగంలో భవ్య, సాయిప్రీతి గోల్డ్‌మెడల్, సంధ్యారాణి, సోహెల్ కాంస్య పతకాలు సాధించారని మాస్టర్ నాయబ్‌రసూల్ తెలిపారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

రాజుపాళెం : రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ఆయనకే దక్కిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని పర్లపాడు, రామచంద్రాపురం గ్రామాల్లో శనివారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బుక్క సముద్రం జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంక్షేమ బావుట బుక్‌లెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టండి

గోపవరం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధ, నియోజకవర్గ పరిశీలకులు జగన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని పీపీ కుంటలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై నిత్యం ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదు దారి పట్టించేలా ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారు నాగార్జున రెడ్డి, బూత్ కమిటీల నియోజకవర్గ కన్వీనరు కల్లూరు రమణారెడ్డి, మున్సిపల్ నాయకులు సుందరరామిరెడ్డి, పుత్తాశ్రీరాములు, యద్దారెడ్డి, కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి, శివారెడ్డి, రాజేశ్వరి, సర్పంచులు లక్ష్మీదేవి, రాధాక్రిష్ణారెడ్డి, కుప్పాల శ్రీరాములు, నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, హరిక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.









































ఎస్సీ సంక్షేమానికి కృషి చేయాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్సీ సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షుడు పెద్దరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. ఎస్సీ సంక్షేమసంఘం రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విలియమ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షునిగా సుబ్బరాయుడులను ఎన్నుకున్నట్లు వివరించారు.

చౌడూరులో మహిళకు డెంగ్యూ

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని చౌడూరు గ్రామంలో మహిళకు డెంగ్యూ జ్వరం సోకింది. వైద్య పరీక్షల్లో నిర్ధారణ కావడంతో కామనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి హనీఫ్‌బాబా ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనుమానితుల రక్త నమూనాలను సేకరించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

బుడ్డా వెంగళరెడ్డికి నివాళి

ప్రొద్దుటూరు: స్థానిక కొర్రపాడు రోడ్డులో ఉన్న బుడ్డా వెంగళరెడ్డి విగ్రహం వద్ద శనివారం సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన 122వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బుడ్డా వెంగళరెడ్డి విగ్రహానికి సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైవీ స్వరూప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పుష్పాభిషేకం చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు.





అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల బెంగుళూరులో వీఫా తైక్వాండో ఇండియా నిర్వహించిన మూడవ అంతర్జాతీయ స్థాయి ఓపన్ తైక్వాండో పోటీలలో ప్రతిభ కనపరచి మెడల్స్ సాధించారు. కళాశాల విద్యార్థులు బెన్‌హర్ వరప్రసాద్ 74 కిలోల కేటగిరి ఫైటింగ్ విభాగంలో సిల్వర్, కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. అలాగే అస్లాం 54 కిలోల విభాగంలో, యష్వేష్ 58 కిలోల విభాగంలో, రుద్రసేనారెడ్డి 62 కిలోల విభాగంలో, వికాస్ 74 కిలోల విభాగంలో ఫైటింగ్, కటాస్ విభాగాలలో ప్రతిభ కనరపచి సిల్వర్ పతకాలు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

వలంటీర్లు, కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి

మైదుకూరు/బ్రహ్మంగారిమఠం : వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను నిబద్ధతతో ప్రజలకు చేరుస్తున్న వలంటీర్ల సేవలతోనే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఆదర్శ సీఎంగా మారారని ఆయన అన్నారు. మైదుకూరులో డీసీఎల్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పింఛన్ల పెంపుపై వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

బ్రహ్మంగారి మఠంలో..

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు పరిచారని, పథకాలు పేదలకు అందాలంటే వలంటీర్లు, గ్రామ సచివాలయాల కన్వీనర్లదే కీలక పాత్ర అని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు.

ఎన్నికకల్లో కన్వీనర్లే కీలకం

బద్వేలు : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి తెచ్చే ప్రక్రియలో సచివాలయ కన్వీనర్లే కీలకమని ఆ పార్టీ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, పరిశీలకులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుంభగిరి సమీపంలో ఉన్న మల్లికార్జునరెడ్డి తోటలో శనివారం సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సమావేశం నిర్వహించారు.

పింఛన్లపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

ప్రొద్దుటూరు : సామాజిక పింఛన్లు తొలగిస్తున్నారని జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మ వద్దని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. ఆయన శనివారం 27, 29 సచివాలయాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన



ప్రొద్దుటూరు : మండల పరిధిలోని మూలవారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన బడి నాడు-నేడు పనులను కలెక్టర్ విజయరామరాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. నాడు-నేడు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నజీర్ అహ్మద్, ఎంఈఓ సావిత్రమ్మ ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో మీరే కీలకం

కలసపాడు : నూతనంగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు రానున్న ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పరిశీలకులు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని సీఎంఆర్ కళ్యాణ మండపంలో కలసపాడు, కాశినాయన మండలాల సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు వారు సమావేశం నిర్వహించారు.